# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





శుక్రవారం 3 నవంబర్ 2023 పేజీలు : 6


## చంద్రబాబును ఎదుర్కొనే దమ్ము జగన్‌కు లేదు



- ఏపీలో ప్రజాస్వామ్యం జగన్ బూటు కాలి కింద చచ్చింది
- జగన్ అక్రమాలపై కేంద్రానికి ఫిర్యాదుతో భయం పట్టుకుంది
- చంద్రబాబు బయటొకొస్తే మీకెందుకు అంత భయం
- ఎప్పటికైన.. న్యాయమే గెలుస్తుందని తెలుసుకోండి
- 2024 ఎన్నిల్లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఇకనైనా బూతు మంత్రులు పద్ధతి మార్చుకోండి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి సోమిమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్

2




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే... ఊరుకునేది లేదు

- గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు
- మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మండిపడ్డ ఎమ్మెల్యే వరప్రసాదరావు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైఎస్సార్ సీపీపై గానీ, నాయకు లపై గానీ టీడీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తేచూస్తూ ఊరుకోబోమని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్ర రావు హెచ్చ రించారు. ఎమ్మెల్యే నివాసంలో గురువారం వైఎస్సా ర్ సీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ స్కిల్ స్కామ్ కేసులో తప్పు చేసి జైలు కెళ్లిన చంద్ర బాబు ఆరోగ్యం బాగాలేదనే సాకుతో కండిషన్ బెయిల్పై విడుదలైతే టీడీపీ వారు సంబరాలు చేసుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వైసీపీ పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది వైసిపి పార్టీ ద్వారా సహాయం పొంది పాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్లు పార్టీ నుండి విడిపోయి తెలుగుదేశం పా ర్టీలో చేరిన మాజీ శాసనసభ్యుడు సునీల్ కుమార్ వైసీపీ నాయకులపై దుర్భాషలాడడం సరైన పద్ధతి కాదని వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. ఇటీవల తెలుగుదేశం

..మిగతా 2 లో

## ఎమ్మెల్యే ఇంటిపై... దాడి

- ఖండించిన ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు
- వైకాపా సీనియర్ నేత బత్తిన విజయ్ కుమార్



గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : గూడూరులోని ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం రాత్రి జరిగిన ఫ్లెక్సీల చించివేత ఘటనపై ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, వైకాపా సీనియర్ నేత బత్తిన విజయ్ కుమార్ ఘటనను ఖండించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే డీఎస్పీ, పోలీసులకు సమాచారం ఇచ్చామ న్నారు. ఫ్లెక్సీలను చించివేసి వీరంగం సృష్టించిన యువకుడు సొసైటీ ప్రాంతానికి చెందిన మతిస్థితి మితం లేని వ్యక్తిగా తెలిసిందన్నారు.అదే నిజమైతే హుందాగా ఉంటామని, ఇంకెవరైనా అయితే వైసిపి సత్తా ఏంటో చూపిస్తామని ఆగ్రహం

..మిగతా 2 లో

## వైసీపీకి కౌన్ డౌన్ మొదలైంది



- సైకో జైలుకుపోవడం ఖాయమని
- బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

2

రానున్న ఎన్నికల్లో వైసీపీని సాగనంపాలని ప్రజలకు,తెలుగుదేశం పార్టీ నాయ కులు పిలుపునిచ్చారు. గురువారం బాబు ష్యూరిటీ భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇం టింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి టీడీపీ అధినేత చంద్రబాబునాయు డు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన, దాడులు, దౌర్జన్యాలు ప్రజలకు తెలియజేశారు.

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)



ప్రజాప్రశ్న
శుక్రవారం 3 నవంబర్ 2023

# వైసీపీకి కౌన్ డౌన్ మొదలైదంది





**ప్రజాదణచూసి ఓర్వలేకే మరో కేసు తప్పుడు కేసులు పెట్టి టీడీపీ అధినేత చంద్రబాబుని జైలుకి పంపించిన సీఎం జగన్మోహన్రెడ్డి బాబు బెయిల్ పై బయటకు రాగా నే ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే మరో తప్పుడు కేసు పెట్టారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉండడం అవసరం రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండడం అవసరమ ని తెలిపారు.**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభమైందని ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా టీడీపీదే గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. జగన్ సర్కారు తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఆధారాలు లేని కేసుల్లో చంద్రబాబును జైల్లో ఉంచి జగన్ రాక్షసానందం పొందుతున్నారనిదీనిని దేశ,రాష్ట్ర ప్రజలంతా ఖండించారుఅందుకే బెయిల్పై వచ్చిన బాబుకు నీరాజనం పలికారు అని. రానున్న ఎన్నికల్లో టీడీపీకి కి విజయం సాధిస్తుందని తెలిపారు.జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భవిషత్ కి గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా.గూడూరు పట్టణం 16వ వార్డు – పూలతోట ప్రాంతం లో స్థానిక నాయకులు వాసిలి ప్రవీణ్, కొమ్మూరు శంకరయ్య, తూపిలి సురేంద్ర,వాసిలి అనిల్, కొమ్మూరు సుమన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలుపుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాండ్ లను ప్రజలకు వివరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ బాబురేపు అధికారంలోకి వస్తే చేయబోయే పథకాలను వివరించి, స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించారు.ఈ సైకో ప్రభుత్వం పాలనకు చరమ గీతం పాడటానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా మన నాయకుడితో కలసి పనిచేస్తున్నారు అని ఆయన తెలిపారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి అఘాయిత్యాలు,అధిక, దోపిడీలు, జరుగుతున్నాయి.శాండ్,ల్యాండు, వైను ల ద్వారా కోట్ల అవినీతి అక్రమ డబ్బును సంపాదించుకుంటున్నారని ఆయన తెలిపారు. దోపిడీలు చేయించడం ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం తప్ప ఈ ప్రభుత్వానికి పాలన తెలియడంలేదు అని ఆయన అన్నారు.ఒక్క ఛాన్స్ అని మనందరిని మోసం చేసి రాష్ట్రాన్ని నాశనం ఘనత ఈ సైకూజగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఓట్ల ద్వారా వైసిపికి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణం పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్ వాటంబేటీ శివకుమార్,గాయం రమణయ్య,నాజరుద్దీన్, గుండాల ఓం ప్రకాష్,పిపెళ్ల అమరయ్య నాయుడు, ఎస్సీ ,బీసీ.సెల్ అద్యక్షులు పల్లి కోటేశ్వరరావు,శివ ప్రసాద్ గౌడ్,అలీ హుస్సేన్,యువత వేముల సునీల్,గుండాల సందీప్,శ్రీకాంత్,వెంకట సాయి,పార్వతయ్య, స్థానికులు యువత తదితరులు అధిక సంక్యలో పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బైలు పై బయటికి రావడంతో నెల్లూరులో ఒక ప్రముఖ టీవీ ఛానల్లో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వైసీపీ నాయకులపై దుర్భాషలు మాట్లాడినట్లు నాయకులు తను దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ వీడియోను తన కళ్లారా చూసినా వెంటనే తనకెంతో కోపంతో పాటూ బాధకలిగిందని వైసీపీ పార్టీ సునీల్ కుమార్ కు ఎమ్మెల్వే టికెట్టు ఇచ్చి రాజశేఖర్ జగన్మోహన్ రెడ్డి ల గుర్తింపుపై ఎమ్మెల్యేగా గెలిచి సునీల్ కుమార్ తెలుగుదేశం చెంతకు చేరిన నీకు వైసీపీ నాయకులను అనే అంత సీను ఉందా అని ఆయన ప్రశ్నించారు. తల్లిపాలు తాగి కొమ్ము గుద్దినట్లుగా నువ్వు పార్టీకి చేసిన అన్యాయాన్ని ఎప్పటికీ మరువలేమని ఆయన పేర్కొన్నారు వైసీపీ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎంత సహాయం చేసి సునీల్ కుమార్ను నెత్తిన పెట్టుకున్నాము గుర్తుంచుకోవాలన్నారు. ఎటువంటి వ్యక్తిని ఇంతగా చాలా దేశామా అని ఇప్పుడు బాధపడుతున్నామని ఆయన వివరించారు. వైసీపీ పార్టీ అంటే సత్తా ఉన్న పార్టీ అని నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన వైసీపీ పార్టీంని తప్పుగా మాట్లాడినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేదంటే దీనిని ఇంతటితో వదిలేది లేదని ఎంత దూరమైనా వెళతామని ఆయన హెచరించారు.మాట్లాడుతూ స్థానికుడన్న ఆహాలతో వచ్చినట్లు వ్యవహరించడం సరికాదన్నారు మీరేమి చేసినా మీరేమీ మాట్లాడిన సహించేది లేదని గూడూరు ఏమి మీ సొంతం కాదని మీ ఆగడాలు కట్టి పెట్టాలని అయిపోయిందన్న విషయం గ్రహించాలని తెలిపారు. వైసిపి పార్టీ సహకారంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నువ్వు టిడిపిలో చేరి నేడు వైసిపి నాయకులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఉంటే సహించేది లేదని తెగిన గుణపాఠం నేర్పుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, సర్పంచులు శ్రీనివాసులు, బల్లి వెంకటేశ్వర్లునాయకులు నరసయ్య మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.త

## గూడూరు ఎమ్మెల్యే ఇంటిపై దాడి

(మొదటిపేజీ తరువాయి)



వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి మెడికల్ రిపోర్టు పరిశీలించిన తరువాత స్పందిస్తామని తెలిపారు. ఇటీవల కాలంలో సునీల్ మాట్లాడే భాష సరిగా లేదని ఆయన విమర్శించారు. అనంతరం వైసీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నివాసంపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా దాడులు చేస్తే సహించేది లేదని, కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు అజీజ్ ఖాన్, మహేందర్, నరసయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బట్టా గోపి యాదవ్, కిష్టయ్య పాల్గొన్నారు..

## తొప్పాని నాగయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కెలివేటి సంజీవయ్య



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తొప్పాని నాగయ్యకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాళులర్పించారు. నాయుడుపేట మండలంలోని కారుమంచి వారి కండ్రికలో గురువారం జరిగిన తొప్పాని నాగయ్య ఉత్తర క్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధార్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట జువ్వలపాలెం సర్పంచ్ తొప్పాని వెంకటరమణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నెల్లూరు వంశీకృష్ణ, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

# చంద్రబాబు బయట ఉంటే ఎన్నికల్లో ఎదుర్కొనే దమ్ము జగన్ కు లేదు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబు బయట ఉంటే ఎన్నికల్లో ఎదుర్కొనే దమ్ము జగనుకు లేదని, చంద్రబాబును జైల్లో పెట్టి ఎన్నికలు వెళ్లాలని జగన్ భావిస్తున్నారన్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన నెల్లూరు మీడియాతో మాట్లాడుతూ.. సీబీఐ, ఈడీలు తన అక్రమాలను విచారణ చేయడానికి ముందే అవే అంశాల్లో చంద్రబాబును బద్నాం చేద్దామని జగన్ కుట్ర పన్నారని, జగన్ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై పురందేశ్వరి మాట్లాడిన వెంటనే చంద్రబాబుపై మద్యం కేసు పెట్టారని ఆయన అన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ చేస్తోన్న ఇసుక కుంభకోణం గురించి పురందేశ్వరి మాట్లాడితే ఇసుక కేసు కూడా పెడతారనుకున్నా..అలాగే పెట్టారని, జగన్ చేస్తున్న అక్రమాలపై ఈడీ, సీబీఐల విచారణను పురందేశ్వరి కోరితే జగన్ సీఐడీని రంగంలోకి దించుతున్నారన్నారు. అంతేకాకుండా.. 'జగన్ ప్రభుత్వం చేసే కుంభకోణాలపై పురందేశ్వరి కేంద్రానికి ఫిర్యాదు చేస్తుండడంతో జగన్ లో భయం పట్టుకుందన్నారు. సీబీఐ, ఈడీలు ఎప్పుడు వస్తాయో తెలీదు కానీ.. సీఎం జగన్ తన చేతిలో ఉన్న సీఐడీ ద్వారా చంద్రబాబుపై కేసులు పెట్టిస్తున్నారు. చంద్రబాబు సహా మాజీ మంత్రులందర్నీ జైలుకు పంపుతామని వైసీపీ నేతలు చెబుతూనే ఉన్నారు. ఏపీలో జగన్ బూటు కాలి కింద ప్రజాస్వామ్యం చచ్చింది. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో ఏపీ లిక్కర్ స్కాం జరిగింది. జగన్.. వైసీపీ నేతలు ఏట్లో పోయే ఇసుకను కూడా దోచేశారు. మేం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తే.. మాపై కేసులు పెడతారా..? దోపిడీ సొమ్మును జగన్ ట్రక్కుల్లో తరలించుకుని వెళ్తుంటే.. సీబీఐ, ఈడీలు ఏం చేస్తున్నాయి. ఏపీలో జగన్ బూటు కాలి కింద ప్రజాస్వామ్యం చచ్చింది.' అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగపట్ల చెరువు వద్ద లభ్యమైంది. గురువారం స్థానికులు గుర్తించి చంద్రగిరి పోలీసులకు సమాచారం. సుమారు 65-70 సంవత్సరాల వయసున్న మృతి చెందిన వ్యక్తి గుర్తుపట్టలేని విధంగా కుళ్ళిపోయి ఉంది. మృతదేహాన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా గుర్తుపట్టిన యెడల చంద్రగిరి పోలీసులను సంప్రదించాలంటూ పోలీసుల ప్రకటించారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 3 నవంబర్ 2023



# అరణియార్ ప్రాజెక్టు.రైతులకు జీవనాధారం

- గేట్లకు ఆయుధ పూజ చేసిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో ప్రకృతి అందాలతో విరాజిల్లుతున్న అరణియార్ ప్రాజెక్టు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆధ్వర్యంలో అరణియార్ గేట్లకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరణియార్ ప్రాజెక్టులో జైకా నిధులతో జరుగుతున్న పనులకు స్థానిక నాయకులు, ప్రజల సహకరించాలని కోరారు.

### రూపురేఖలు మారుతున్న అరణియార్ ప్రాజెక్టు

తుడా నిధులతో రూపురేఖలు మారుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ వ్యూటవర్, చిల్డ్రన్స్ పార్క్, ఉద్యానవనం మొదలైన పనులను తోరితగతిన పూర్తి చేయాలని కోరారు తద్వారా అరణియార్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారనుంది

### అరణియార్ ప్రాజెక్టు..రైతులకు జీవనాధారం

పిచ్చాటూరు,నాగలాపురం మండల రైతులు అరణియార్ ప్రాజెక్టు ద్వారా విడుదలయ్యే నీటి ద్వారా కొన్నివేల కుటుంబాలు వ్యవసాయ చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు,అరణియార్ ప్రాజెక్టు అధికారులు,మండల అధికారులు పాల్గొన్నారు

# జగన్ ఆటలు ఇక సాగవు

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధిని మరచి, అందని కాడికి దోచుకో దాచుకో అన్న నినాదంతో ముందుకెళుతున్న జగన్ ఆటలు ఇక సాగవని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం పెళ్లకూరు మండలంలోని పాలచూరు పంచాయతీ జంగాలపల్లి లో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి అరాచకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాలను అణగదొక్కాలన్న వైసిపి దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని,రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మహానాడులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ విడుదల చేసిన మేనిఫెస్టోను అమలు చేస్తారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.







# రాజకీయాల్లో మేలిమి ముత్యం "మేకపాటి గౌతమ్ రెడ్డి"





- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి
- రాజకీయాల్లోనే కాకుండా ప్రజాక్షేత్రంలో తనదైన ముద్ర
- మరణం ఇప్పటికీ జీవించుకోలేకపోతున్నాం
- మేకపాటి గౌతంరెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డు కూడలి లో దివంగత మంత్రి మేకపాటి గౌతం రెడ్డి కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. గౌతంరెడ్డి 52వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈనాటి రాజకీయాల్లో మేలిమి ముత్యం మేకపాటి గౌతం రెడ్డి అని కొనియాడారు. రాజకీయాల్లోనే కాకుండా ప్రజా క్షేత్రంలోనూ తనదైన ముద్ర వేసుకున్న గౌతం రెడ్డి గుండెపోటుతో అకాల మరణం చెందడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేతో ఒకసారి మంత్రిగా పనిచేసిన ఆయన.. నూతన పరిశ్రమల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళి, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మానుగుంట మహీధర రెడ్డి, వరప్రసాద్, కిలివేటి సంజీవయ్య, నగర కమిషనర్ వికాస్ మర్మత్, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదల భూములకు పట్టాలివ్వాలంటూ ఎర్రదళం డిమాండ్

- ఎర్రదళం ఓజిలి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- సాగుచేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలి
- జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఎర్రదళం( సిపిఎం పార్టీ) రోజులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మండలం కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద గురువారం మండలంలోని మాచవరం, కుందాం, పేదలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ మాచవరం సర్వే నెంబరు 207,226 లో భూములు సాగు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం,పోలీసు యంత్రాంగం నిమ్మ చెట్లు తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు పేదలకు రెండు ఎకరాలు భూములు అడిగితే ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మరోవైపు భూస్వాములకు పెత్తందారులు మాత్రం వందలాది ఎకరాలు ఆక్రమించుకుంటే రెవెన్యూ అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు కుందం రెవెన్యూ సర్వే నెంబరు 1లో 1200 ఎకరాలు మేత పోరంబోకు భూములు ఉన్నని వాటిని సర్వే చేసి గిరిజనులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు అందరికీ భూములు ఇవ్వాలని పదేపదే మీడియాలో దానికి మాత్రమే పరిమితమయ్యారని వాస్తవానికి ప్రజాక్షేత్రంలో అర్హులైన పేదలకు భూములు ఇవ్వడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సాగు భూములకు పట్టాలు పంపిణీ చేయడం లో విఫలమయ్యారని ప్రథమ పౌరుడుగా మండలంలో మాచవరం కుందాం పేదలకు సాగుభూములు కి పట్టాలు ఇప్పించి పేదలకు అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు పేదలకు సాగుభూములు పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఓజిలి మండలంలో పెద్ద ఎత్తున భూ పోరాటం నిర్వహిస్తామని అవసరమైతే జిల్లా మొత్తం అన్ని గ్రామాల నుంచి పేదల సమీకరించి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు సీపీఎం నేత చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు సాగు భూములకు పట్టాలు వచ్చేవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు అనంతరం సీపీఎం నేతలు సివకవి ముకుందా చేంగయ్య మాట్లాడుతూ పేదల సాగు భూమిపై రెవెన్యూ అధికారులు అన్యాయంగా నిమ్మ చెట్లు తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు అనంతరం తహశీల్దార్ వినతి పత్రం సమర్పించారు తహశీల్దార్ న్యాయం చేస్తానని హామీనీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు పద్మమ్మ . చంద్రకళ మాచవరం గ్రామస్తులు విశ్వనాథ్ గురవయ్య , కుందం గిరిజనుల తదితరులు పాల్గొన్నారు.,




**తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు, కుందాం ,మాచవరం ప్రజలు**

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు





- నవంబర్ 18న పంచమి తీర్థానికి అమ్మవారి పుష్కరిణి ముస్తాబు
- టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి

**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతర టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 14న గజ వాహనం, 18న పంచమి తీర్థానికి విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, పోలీసుల అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పంచమితీర్థం నాడు శ్రీవారి పడి ఊరేగింపు అలిపిరి పాదాలమండపం నుంచి మొదలవుతుందని, కోమలమ్మ సత్రం, పసుపు మండపం మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని తెలిపారు. దారి పొడవునా గజరాజులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని, తిరుపతి కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పుష్కరిణి స్నానం కోసం వచ్చే భక్తులు వేచి ఉండేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి రోడ్డు వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలని, ఇక్కడ భక్తుల కోసం క్యూలైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. పంచమి తీర్థానికి ముందస్తుగా జిల్లా ఎస్పీతో కలిసి భద్రతా ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని నిఘా, భద్రత అధికారులను ఆదేశించారు. పంచమి తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైనన్ని తాగునీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అదనంగా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని ఆరోగ్య విభాగం అధికారులకు సూచించారు. అదేవిధంగా సిమ్స్, కేంద్రీయ వైద్యశాల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య శిబిరం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని కోరారు. అమ్మవారి వాహనాలు, తండ్ల పటిష్టతను ముందస్తుగా పరిశీలించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహన సేవలో భక్తులను ఆకట్టుకునేలా వివిధ ప్రాంతాల నుంచి కళాబృందాలను ఆహ్వానించాలన్నారు. నవంబరు 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 9న లక్ష కుంకుమార్చన, అంకురార్పణకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాహనసేవలను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆదేశించారు. భక్తులకు సేవలందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చక స్వాములు బాబుస్వామి, మణికంఠ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రీ సర్వే సమగ్రంగా ఉండాలి

- బిఎల్ఓ లకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఆదేశం



**చిట్టమూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిట్టమూరు ఎంపీడీఓ కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ గూడూరు నియోజవర్గం పరిధిలోని చిట్టమూరు మండలం బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ ను 2024 ప్రకారం బిఎల్ఓ లు డోర్ టు డోర్ సర్వే చేయాలని సూచించారు. అందరూ బిఎల్వోలు మీటింగ్ కు హాజరు కావాలని, హాజరు కానీ వారిపై చర్యలు ఉంటాయని తెలియజేశారు. బిఎల్వోలు ఫారం- 6, 6ఏ ,7, 8 మరియు 8ఏ లపై అవగాహన కలిగి ఉండాలని, ఆ ఫారం లను ఏ సందర్భాలలో వినియోగించాలని తెలియజేశారు. స్పెషల్ క్యాంపెయిన్ డే ఉన్నప్పుడు ఫారం-6 లో 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారు కొత్త ఓటరుకి అర్హులు అవుతారని వారి నుండి సంబంధిత ఫారాలను తీసుకోవాలని చెప్పారు. ఫారం 6-ఏ లో ఈ ప్రదేశానికి సంబంధించిన ఓటర్లు విదేశాల్లో ఉంటూ పాస్పోర్ట్, వీసా ఆధారాలతో నమోదు చేయొచ్చని పేర్కొన్నారు. ఫారం-7లో చనిపోయిన ఓటర్లు, పెళ్లి అయ్యి గ్రామాన్ని వదిలి వెళ్ళిన వాళ్ళు మరియు శాశ్వతంగా మరోచోటికి వెళ్లిపోయిన వారిని చూపాలని తెలియజేశారు. ఫారం-8లో ఓటర్ పేర్లు గాని అడ్రస్ గాని కరెక్షన్ చేయుట కొరకు ఓటర్ కి వివరించి వారి చేత ఆ ఫారం నందు సంతకాలు పెట్టించుకోవాలని వివరంగా తెలియజేశారు. జెండర్ రేషియో, ఈపీ రేషియో పర్సంటేజ్ ను సమగ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్డిఓ సూచించారు. పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ వివరాలతో అవగాహన కలిగి ఉండాలని బిఎల్వోలకు వరకు సూచించారు. బిఎల్వోలు వాళ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిఐపి మరియు విఐపి, ప్రజా ప్రతినిధులు, అనధికారులు ఓటర్ జాబితాలో ఉన్నారా లేదా అని పరిశీలించుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. జీరో డోర్ నెంబర్లు విషయమై చిట్టమూరు మండలంకు సంబంధించి ఫారం-8 ల ద్వారా డోర్ నెంబర్లు ఓటరు లిస్టుకు చేర్చాలని సూచించారు. అదేవిధంగా 100 సంవత్సరాలు దాటిన ఓటర్లను పరిశీలించి, వారి వయసు నిర్ధారించుకుని అవసరమైతే వారి వయసును సరిచేయుటకు ఫారం-8 ను నమోదు చేయాలని సూచించారు. రూఫ్ లెస్ ఓటర్లను గుర్తించి వారికి సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సురక్ష నందు వారికి రైస్ కార్డు, ఆధార్ లను మంజూరుచేసి, వారికి కూడా ఓటు నమోదుచేయుటకు సరియగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నుంచి వచ్చిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ వారు అమలు చేయాల్సి ఉంటుందని అందుకు మండల స్థాయిలో తాహసిల్దార్లు తెలిపిన విధంగా బిఎల్ఓలు నడుచుకోవాలని పేర్కొన్నారు. డోర్ టు డోర్ సర్వే చేసి ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్ అవకతవకలను సరి చేసే అవకాశం ఉన్నదని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా బిఎల్వోలు పనిచేయాలని ఆర్డీవో ఆదేశించారు. ఎలక్షన్స్ సమయానికి ఎటువంటి అవకతవకలు ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ఓ లదని ఆర్డీవో తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయలక్ష్మి, రీసర్వే ఉప తహసీల్దార్ నిరంజన్, మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధులత, ఈవోపీఆర్డి మనోహర్ గౌడ్ సూపర్వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు సరికొత్తగా...!

- తిరుపతిలో హెలికాప్టర్ రైడ్ ప్రారంభం
- ఒక్క రైడ్‌కు రూ.6వేలు చెల్లించాలి
- ప్రారంభించిన ఏరో డాన్ అనే సంస్థ

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లే భక్తులకు సరికొత్తగా శుభవార్త. తిరుపతిలో హెలికాప్టర్ రైడ్ ప్రారంభమైంది. చెన్నైకు చెందిన ఏరో డాన్ ఏవియేషన్ సంస్థ నిర్వాహకులు.. తిరుపతి తుమ్మలగుంట క్రికెట్ స్టేడియం నుంచి ప్రారంభించారు. ఈ హెలికాప్టర్ రైడ్ ద్వారా తిరుపతి శేషాచల అందాలను, తిరుపతి పరిసరాలు వీక్షించేందుకు రూ. 6 వేలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారి కోసం కూడా ప్రత్యేకంగా ప్యాకేజీ రూపంలో కూడా బుక్ చేసుకోవచ్చు అని నిర్వాహకులు తెలిపారు. స్థానికులతో పాటూ భక్తులు కూడా ఈ రైడ్ ఎంజాయ్ చేయొచ్చంటున్నారు. 'ఏరో డాన్' అనే సంస్థ తిరుపతి, చంద్రగిరి చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలను విహంగ వీక్షణం చేసేందుకు ఈ రైడ్‌ని తీసుకొచ్చింది. ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు. బుకింగ్స్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ హెలికాప్టర్‌లో ఆరు సీట్ల కెపాసిటీ ఉంటుంది. అంటే పైలట్ కాకుండా ఐదుగురు పర్యాటకులు హెలికాప్టర్‌లో రైడ్‌కు వెళ్లొచ్చు. తిరుపతి చుట్టు పక్కల అందాలతో పాటుగా శేషాచలం అడవుల్ని చూసే అవకాశం ఉంటుందని ఏరో డాన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ రైడ్ సక్సెస్ అయితే తిరుపతి టు చెన్నై మార్గంలో కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉందని ఏరో డాన్ ప్రతినిధులు చెబుతున్నారు.

## దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో కొలువైన మేథో గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజ లు చేశారు. ముందుగా స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేల జలాలతో శాస్త్రో క్తంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాభరణాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేదపండితులు స్వామివారికి 108 దీపాల పర్వత హారతి, చక్ర హారతి, కుంభహారతి, మహా మంగళహారతి సమర్పిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## అండగా మేమున్నాం..! ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య

- ఎంపీటీసీ కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు భరోసా

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కుప్పరగుంట గ్రామానికి చెందిన ఎంపీటీసీ నరసమ్మ భర్త దయానందం సోమవారం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం వారి స్వగ్రహనికి చేరుకుని పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించి మీకు అండగా మేమున్నాం అంటూ మనోధైర్యం నింపి వెళ్లారు. ఎమ్మెల్యేతో పాటు పట్టణ అధ్యక్షులు మనిరెడ్డి, పుదూరు ఉప సర్పంచ్ పిల్లాసి మనీ, నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, మధు రెడ్డి,ఉన్నారు.



ప్రజాప్రశ్న
శుక్రవారం 3 నవంబర్ 2023



# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా ప్రభుత్వంపై మండిపాటు
- జీవోలు ఇచ్చిన అజయ్ కళ్ళం రెడ్డిని విచారించరా?
- మద్యం టెండర్ల లో చంద్రబాబు తప్పు చేసారనడం సిగ్గుచేటు
- బలహీనవర్గాల అణిచివేతే లక్ష్యంగా కొల్లు రవీంద్ర పై అక్రమ కేసు
- చంద్రబాబుపై సీఐడీ కేసులు ఫిర్యాదుదారులంతా జగన్ సొంత మనుషులే

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబు హయాములో మద్యం కుంభకోణం జరిగిందని జగన్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టటం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.మద్యం లైసెన్సుల కేసులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపైకక్షతోపెట్టినఅక్రమకేసునుఉపసంహరించుకోవాలి.తెలుగుదేశం పార్టీ నాయకుల డిమాండ్ చేశారు.తెదేపా అధినేత చంద్రబాబుపై వేధింపులు తీవ్రతరం చేసి అక్రమ కేసుల పరంపర కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వం. ఇప్పటి వరకూ సీఐడీలో ఆయ నపై మొత్తం ఆరు కేసులు నమోదు చేయిం చింది. ఈ కేసులన్నింటిలోనూ ఫిర్యాదుదారులం దరూ.. వైకాపా ప్రభుత్వంలో సమగ్ర వ్యవస్థ లను తమ గుప్పిట్లో పెట్టుకున్న అనుచర బృందమే. గత ప్రభుత్వ హయాంలో అమలైన ఉచిత ఇసుక విధానం, మద్యం విధానం పైన నమోదు చేసిన కేసుల్లో వారేనని అన్నారు.తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గూడూరు పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు అధ్యక్షతన పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి 2015లో అక్రమంగా మద్యం లైసెన్సులు మంజూరు చేశారని ఆరోపిస్తూ అప్పటి మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ,మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యి, వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కక్షపూరితంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులైన అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర. తదితర నాయకులపై అక్రమ కేసులు బనాయించి కుట్రపూరితంగా వ్యవహరించడం జరిగిందని దీనికి పరాకాష్టగా చంద్రబాబు నాయుడు పై అనేక అక్రమ కేసులు బనాయించి 52 రోజులు జైలులో ఉంచడమే వీరి కుట్రపూరిత , కక్షపూరిత పాలనకు నిదర్శనమని అన్నారు.నా బీసీల ు , నా ఎస్సీలు, నామైనారిటీలు అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చే జగన్మోహన్ రెడ్డి గెలిచినప్పటినుంచి బీసీలు, ఎస్సీలు, మైనారిటీలపైనే అత్యధికంగా దాడులు చేసి హతమార్చారని , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలైన అనేకమంది బీసీలు, ఎస్సీలపై దాడులు చేసి హతమార్చారని , దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ తీసివేసి, కార్పొరేషన్ ద్వారా బీసీ నిరుద్యోగ యువతని ఆదుకుంటున్న అనేక పథకాలను తీసివేశాడని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే దానిని 24 శాతానికి తగ్గించాడని , బీసీలను అణగదొక్కుతూ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని, జనాభాలో 56% బీసీలు ఉన్నారని, రాబోవు రోజులలో మీకు గుణపాఠం తప్పదని అన్నారు.చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బైలు వస్తుందని ముందు రోజే పసికట్టిన ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పటికప్పుడు అక్రమంగా కొల్లు రవీంద్ర, చంద్రబాబు నాయుడు ల మీద అక్రమంగా మద్యం లైసెన్సులు మంజూరు చేశారని అప్పటికప్పుడు తడుముకొని అక్రమ కేసు పెట్టడమే దీనికి నిదర్శనమని అన్నారు. వెంటనే కొల్లు రవీంద్ర చంద్రబాబు నాయుడు ల మీద పెట్టిన అక్రమ మద్యం లైసెన్సుల కేసును ఉపసంహరించుకోవాలని, ఇకనైనా కక్షపూరిత రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇలాగే వ్యవహరిస్తే రాబోయే ఐదు నెలల తర్వాత ప్రజాక్షేత్రంలో చిత్తుచిత్తుగా వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,పిల్లెల శ్రీనివాసులు,యనమల దినేష్,తాతపూడి ఇజ్రాయిల్ కుమార్,గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి, తాళ్ల సుబ్బమ్మ, గుండాల శ్రీదేవి, రావుల శివప్రసాద్ గౌడ్,మేకల కుమార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం

**తిరుపతి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా పిచ్చాటూరు బీసీ బాలికల వెల్ఫే హాస్టల్ ను సత్యవేడు ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం గురువారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ బాత్రూములకు తలుపులు లేకపోవడం, గదుల పైకప్పు పెచ్చులు ఊడి దర్శనం ఇవ్వడం, హాస్టల్ పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలతో నిండి ఉండడం చూసి ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న హాస్టల్ వార్డన్ గీత పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ హాస్టల్ డిడి భాస్కర్ రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. వెంటనే హాస్టల్ లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, పేద విద్యార్థులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కే వెంకట చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కె.వి భాస్కర్ నాయుడు, గజేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి, తప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుందరరామకి పులివర్తి నివాళి



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం యన్. ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన సుందరరామ నాయుడు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులుతో కలిసి సుందరరామ నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో మరో వివాదం



- మంత్రి రోజా ఫోటోగ్రాఫర్ మెడలో అన్యమత గుర్తు
- వీడియో వైరల్...విమర్శలు విలువ
- శ్రీవారి భక్తులు విస్మయం..చర్చానీయంశం

*తిరుమలలో మంత్రి రోజా వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ నిబంధనలు ఉల్లంఘించారు. మంత్రి రోజా వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల వచ్చారు. ఆమెతో పాటు వ్యక్తిగత ఫొటోగ్రాఫర్‌ను స్టెయిన్ కూడా తిరుమలకు వచ్చారు.స్టెయిన్ మెడలో అన్యమత గుర్తు ఉన్న గొలుసు ఉండగా.. గొల్లమండపం ఎక్కారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించారని వివాదం మొదలైంది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.*

**తిరుపతి బ్యూరో( ప్రశ్న న్యూస్) :** తిరుమలలో అన్యమత గుర్తు కలకలం రేపింది. టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా అన్యమత శిలువ గుర్తుతో మంత్రి రోజా ఫోటో గ్రాఫర్ తిరుమలకు రావడం చర్చనీయాంశం అయ్యింది. మంత్రి రోజా గురువారం ఉదయం శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. మంత్రి పర్సనల్ ఫోటోగ్రాఫర్ స్టెయిన్ కూడా తిరుమలకు వచ్చాడు. ఈ క్రమంలోనే స్టెయిన్ మెడలో అన్యమత గుర్తు కలిగిన చైన్ కనిపించంది. తిరుమల శ్రీవారి ఆలయంకు అభిముఖంగా ఉన్న గొల్లమండపం దగ్గర ఫోటోగ్రాఫర్ షేన్ మెడలో చైన్ ఉన్న వీడియో వైరల్ అవుతోంది. ఈ క్రమంలో ఫోటోలు తీసేందుకు ఫోటోగ్రాఫర్ స్టెయిన్ అన్యమత గుర్తు ఉన్న గొలుసుతో గొల్లమండపం ఎక్కారు. దీంతో ఈ చైన్ బయటపడింది. తిరుమలలో అన్యమత గుర్తులు, రాజకీయ గుర్తులు, జెండాలు తిరుమలకు తీసుకుని రావొద్దని నిషేధం ఉన్నప్పటికి సాక్షాత్తూ మంత్రి పర్సనల్ ఫోటో గ్రాఫర్ షేన్ అన్యమత గుర్తు కలిగిన చైన్‌తో తిరుమలలో తిరుగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై టీటీడీ విజిలెన్స్ సిబ్బంది స్పందించి చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. గతంలో కూడా పార్టీలకు సంబంధించిన జెండాలు కలకలం రేపాయి. తాజాగా మంత్రి ఫోటోగ్రాఫర్ ఇలా శిలువ గుర్తుతో కనిపించడం చర్చనీయాంశమైంది.

# గోవిందప్ప నాయుడు కర్మక్రియలకు హాజరైన పులివర్తి నాని





**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం కమ్మకండ్రిగ పంచాయతీ గెరికచేనుపల్లి కి చెందిన వైకుంఠం గోవిందప్ప నాయుడు కర్మక్రియలకు నాయకులతో కలిసి హాజరైన చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వైకుంఠం గోవిందప్ప నాయుడు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 3 నవంబర్ 2023

# విద్యార్థులు విజ్ఞాన వంతులుగా ముందుకెళ్లాలి




▸▸ గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** విద్యార్థులు మానవీయ విలువలు నేర్చుకుని విజ్ఞానవంతులుగా నేటి పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలని గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో ) కిరణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. కోట శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం పాల్గొనే నాసా నిర్వహించే యన్.యస్.యస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ కు కోట శ్రీ చైతన్య స్కూల్ నుంచి శ్యామూల్ జాన్, సాయి సుధీప్, విజ్ఞేశ్వర్, చాతుర్య, అజిత్,కృతిక్, సాత్విక్ ప్రిన్స్ విద్యార్థులు పాల్గొంటున్నారు. వారిని ప్రోత్సహిస్తూ కోట ప్రగతిని విశ్వావ్యాప్తం చేయాలని ముఖ్య అతిధులు లక్ష్యనిర్దేశం చేశారు. 2022 యన్.యస్.యస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో గెలుపొందిన విద్యార్థుల కొరకు గురువారం కోట శ్రీ చైతన్య స్కూల్ నందు అభినందన సభ ను స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, కోట తహసీల్దార్ పద్మావతి లు పాల్గొన్నారు. ఆర్డీవో కు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్డీవో ప్రసంగిస్తూ విద్యార్థులుగా మొదట మానవీయ విలువలు నేర్చుకుని విజ్ఞానవంతులుగా నేటి పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలని చక్కని ప్రేరణ కలిగించారు. అంతేకాకుండా విద్యార్థులకు ఇస్రో, నాసా, చంద్రయాన్ 3, విక్రమ్ ల్యాండర్, ఆదిత్య %ూ%1 పై అవగాహన కల్పించి పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీశారు.

-ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) అనేది బెంగుళూరు కేంద్రంగా ఉన్న భారత ప్రభుత్వం యొక్క మార్గదర్శక అంతరిక్ష పరిశోధనా సంస్థ. గ్రహాల అన్వేషణ మరియు అంతరిక్ష శాస్త్ర పరిశోధనలను కొనసాగిస్తూనే, జాతీయ అభివృద్ధిలో అంతరిక్ష సాంకేతికతను అభివృద్ధి చేయడానికి మరియు ఉపయోగించాలనే లక్ష్యంతో ఇస్రో 1969లో ఏర్పడింది. ఇస్రో 1962లో భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ స్థాపించబడిన దాని పూర్వీకుడు, (ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్)ని భర్తీ చేసింది. జవహర్‌లాల్ నెహ్రూ మరియు శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్, భారత అంతరిక్ష ప్రయోగాన్ని పితామహులుగా గుర్తించారు అనీ ఆర్డీవో కిరణ్ కుమార్ విద్యార్థుల కు వివరించారు.

-నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా )

నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ నాసా అనేది ఏరోస్పేస్ మరియు ఏరోనాటిక్స్‌లో అధునాతన పరిశోధనలతో పాటు పౌర అంతరిక్ష కార్యక్రమంపై నియంత్రణలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా యొక్క ప్రభుత్వ యాజమాన్యంలోని ఏజెన్సీ. అంతరిక్ష విజ్ఞానం యొక్క శాంతియుత అనువర్తనాన్ని ప్రోత్సహించడానికి సైనికంగా కాకుండా పౌర ప్రాంతాల వైపు ప్రత్యేక ధోరణితో అప్పటి అధ్యక్షుడు డ్వైట్ %ణ%. ఐసెన్‌హోవర్ దీనిని స్థాపించారు అనీ విద్యార్థుల కు ఆర్డీవో కిరణ్ కుమార్ వివరించారు.




-చంద్రయాన్ 1,2,3ల పై విద్యార్థుల కు ఆర్డీవో వివరణ.

చంద్రుడి గుట్టు విప్పేందుకు ఇస్రో గత 15 ఏండ్లుగా చేస్తున్న ప్రయోగాలు సరికొత్త విషయాల్ని బయటపెట్టాయి. ఆఖరి నిమిషంలో చంద్రయాన్-2 విఫలమైనా.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్-3తో జాబిల్లిపై విజయపతాకం ఎగురవేశారు.లి

-చంద్రయాన్-1

అక్టోబర్ 22, 2008న శ్రీహరికోట నుంచి చంద్రయాన్-1ను ప్రయోగించారు. ఈ సక్సెస్ ఇస్రోలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. జాబిల్లి ధ్రువ ప్రాంతాల్లోని నీటి జాడ ఉందని చెప్పే ముఖ్యమైన డాటా లభ్యమైంది. చంద్రుడిపై ఎక్కడ దిగాలన్న దానికి సంబంధించి హై రిజాల్యూషన్ మ్యాపుల్ని సమకూర్చింది.లి

-చంద్రయాన్-2.

రెండో లూనార్ మిషన్(చంద్రయాన్-2)ను జూలై 22, 2019న ఇస్రో చేపట్టింది. ఆర్బిటార్, ల్యాండర్, రోవర్‌లను స్పేస్‌క్రాఫ్ట్‌లో చేర్చి.. చంద్రుడిపైకి పంపింది. చంద్రుడికి 100 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్య వరకు విజయవంతంగా వెళ్లింది. ల్యాండర్ విక్రమ్‌ను వేరుపర్చే సంక్లిష్టమైన ప్రక్రియను చేపట్టడంలో సక్సెస్ అయ్యారు. సాఫ్ట్ ల్యాండింగ్ వద్ద విఫలమైంది. ఆర్బిటార్‌లోని 8 సైంటిఫిక్ పరికరాలు ఇప్పటికీ సమర్థంగా పనిచేస్తున్నాయి. చంద్రుడిపై సోడియం పుష్కలంగా ఉందని గుర్తించింది.

-చంద్రయాన్-3

జూలై 14, 2023న ఇస్రో ప్రయోగించింది. ప్రగ్యాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై దిగి మట్టిని సేకరించటం, అందులో ఉండే మూలకాలను విశ్లేషించటం, నీటి జాడను గుర్తించటం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. అలాగే భూమి-చంద్రుడి మధ్య దూరాన్ని అత్యంత కచ్చితంగా కొలవటం. అంతుబట్టని విధంగా ఉన్న చంద్రుడి ఉపరితలం వాతావరణాన్ని ప్రగ్యాన్ రోవర్ మరింతగా శోధించనున్నది అనీ విద్యార్థులకు ఆర్డీవో కిరణ్ కుమార్ వివరించారు.

-సూర్యుడి మీద పరిశోధనలు ఎందుకు.?

విశ్వం కోటానుకోట్ల నక్షత్రాల సమాహారం. ఈ నక్షత్రాలు నిరంతరం శక్తిని విడుదల చేస్తుంటాయి. విశ్వం పుట్టుక, భవిష్యత్తుల గురించి తెలుసుకోడానికి నక్షత్రాలే ప్రధాన ఆధారం. భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రమైన సూర్యుడిని పరిశోధిస్తే, విశ్వం గురించిన మరింత సమాచారాన్ని తెలుసుకోవచ్చు. సూర్యుడి లాంటి నక్షత్రాల్లో ఉండే పరిస్థితులను భూమ్మీద సృష్టించి, వాటిపై పరిశోధనలు చేయడం అసాధ్యం. అందుకే నేరుగా సూర్యుడిపైనే పరిశోధనలు చేసేందుకు అంతరిక్ష సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే ఇస్రో సూర్యుడి గురించి తెలుసుకునేందుకు చేస్తున్న ప్రయోగమే ఆదిత్య ఎల్టీటీ.అనీ ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు . ఇప్పటికే నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీలు సూర్యుడిని పరిశీలించేందుకు చాలా ప్రయోగాలు చేశాయి. సూర్యుడి గురించిన సమాచారం తెలుసుకోవడం మాత్రమే కాదు.. సూర్యుడి మీద నిరంతరం ఓ కన్నేసి ఉంచడానికే ఇస్రో ఈ ప్రయోగం చేస్తోంది. సూర్యుడిలో ఉత్పన్నమయ్యే సౌర తుపానులను ముందుగానే గుర్తించడానికి కూడా ఈ ప్రయోగం ఉపయోగపడుతుంది అనీ విద్యార్థులకు ఆర్డీవో తెలియజేసారు.

-అమ్మానాన్నలే అద్భుత దైవాలు!:ఆర్డీవో

తల్లిదండ్రులు తమ సంతానానికి జన్మనివ్వడమేగాక తమ శక్తికి తగినట్లుగా అన్న వస్త్రాలను సమకూరుస్తూ పెంచి పెద్ద చేస్తారు. నన్నింత ఉన్నతునిగా తీర్చిదిద్దిన నా తండ్రి ఆజ్ఞలను పాటించడమే నా జీవితంలో ప్రధాన కర్తవ్యం’. అడవులకు వెళ్లడం మానుకొని రాజ్యాన్ని పరిపాలించవలసిందిగా కోరినప్పుడు శ్రీరామచంద్రుడు, దాన్ని సున్నితంగా తిరస్కరిస్తూ, తమ రాజ పురోహితుడైన వసిష్ఠునితో అన్న మాటలివి. ‘సంతానాన్ని పెంచడానికి తల్లి పడే శ్రమ, తపన వెల కట్టలేనివి. అమ్మ నలుగుపెట్టి స్నానం చేయించి నిద్రపుచ్చుతుంది. ప్రేమతో మాట్లాడుతూ, ఆలనా పాలనా చూస్తూ ప్రాణప్రదంగా పెంచుతుంది.

-అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల కు ఆర్డీవో కిరణ్ కుమార్ సూచించారు.

- ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ

చిన్నతనం నుంచి కష్టపడటంతో మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందారనిలి కొనియాడారు. 1998వ సంవత్సరంలో ప్రోఖ్రాన్-2 అణుపరీక్షల్లో అబ్దుల్ కలాం ముఖ్యపాత్ర పోషించారని, క్షిపణి లిప్రాజెక్టుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికి మరిచిపోలేనివని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం సేవలకు గుర్తింపుగా భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మభూషణ్, పద్మవిభూషణ్, భారతరత్న పురస్కారాలు లభించాయన్నారు.

-కలామ్ జీవన ప్రస్థానం స్ఫూర్తిదాయకంలి

రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు. పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి వరకు సాగిన అబ్దుల్ కలామ్ జీవన ప్రస్థానం మనందరికీ స్ఫూర్తిదాయకమని ఆర్డీవో కిరణ్ కుమార్ కొనియాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు టి -షర్ట్స్, పెన్స్, మెడల్స్, ప్రశంసా పత్రాలు ఆర్డీవో కిరణ్ కుమార్ చేతుల మీదుగా అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వేంకట సుధీర్ , జోనల్ డీన్ శివయ్య , నాసా ఇంచార్జి రామకృష్ణ , జోనల్ పి.డి. ఠాగూర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# శివుడి నామ స్మరణలో రష్యన్ భక్తులు



▸▸ శ్రీకాళహస్తిలో రష్యన్ దేశస్తుల సందడి

▸▸ రాహు కేతు పూజలు చేసిన భక్తులు

*శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న రష్యన్ దేశస్తులు సందడి చేశారు. ఆలయంలో రాహు కేతు పూజలు చేసి.. ఆ తర్వాత స్వామి, అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి రావడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణ శైలికి ముగ్ధులయ్యారు. ఆలయ చరిత్ర, ప్రాచుర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఓం నమశ్శివాయ అంటూ శివుడి నామ స్మరణ చేసిన రష్యన్ భక్తులు.బి*

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రష్యన్ భక్తులు శ్రీకాహస్తీశ్వర స్వామి ఆలయంలో సందడి చేశారు. 20 మంది రష్యన్‌లు గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి విచ్చేసి రాహు కేతు పూజ చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల దర్శించుకుని ఆలయం శిల్పకళను సందర్శించారు. శ్రీ కాళహస్తీశ్వర ఆలయానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు భక్తులు. ఆలయంలో రాహుకేతు పూజలు చేయడం మనసుకు ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు. ఓం నమశ్శివాయ అంటూ శివ నామ స్మరణ చేస్తూ ఆలయంలో ఎక్కువ సేపు గడిపారు. రష్యన్ భక్తులు ఓం నమ:శివాయ నామస్మరణతో తన్మయత్వం పొందారు. గాలిగోపురం, వెయ్యి కాళ్ల మండపాలు, ఈ ఆలయ నిర్మాణ శైలి, అద్భుతమైన భారతీయ వాస్తు కళకు రష్యన్లు ముగ్ధులయ్యారు. ఆలయంలో శిల్ప సౌందర్యాన్ని వీక్షించారు. అంతేకాదు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆలయ అధికారులను అడిగి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు..ఇక్కడ ఆలయ పరిసరాలను, పచ్చదనాన్ని చూసి ముగ్ధులయ్యారు.

